## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:158 | గురువారం జనవరి 01 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## 2025 సంవత్సరానికి శుభం కార్డు

### లాభాల్లో ముగిసిన సూచీలు



గత నాలుగు సెషన్లుగా నష్టాలతోనే పయనం సాగించిన దేశీయ సూచీలు బుధవారం మాత్రం లాభాల జోరు అందుకుని 2025 సంవత్సరానికి శుభం పలికాయి. ముఖ్యంగా స్టీల్ స్టాక్స్ భారీ లాభాలను అందుకోవడం సూచీలకు కలిసొచ్చింది. అలాగే క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మార్కెట్లను ముందుకు నడిపాయి.

## కాశ్మీర్‌లో మంచుదుప్పటి



శ్రీనగర్,డిసెంబర్31: జమ్ముకశ్మీర్ లోని కశ్మీర్ లోయ లో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెదజల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు దృశ్యాలను సోషల్ మీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.




2లో..


## గోదావరి జలాల్లో 968 టీఎంసీల పరిరక్షణకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం

హైదరాబాద్:
పోలవరం నుంచి గోదావరి జలాల మళ్లింపునకు ఏపీ సర్కారు ప్రయత్నాల దృష్ట్యా రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతున్నామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వపరంగా, చట్టపరంగా అన్ని రకాలుగా చర్యలు చేపట్టామని చెప్పారు. "బనకచర్ల, నల్లమలసాగర్ ప్రాజెక్టులు నిబంధనలకు విరుద్ధమని చెప్పాం. ట్రైబ్యునల్ తీర్పులు, చట్టాలు, జలసంఘం మార్గదర్శకాలకు విరుద్ధం. ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని కేంద్రానికి లేఖలు రాశాం. రాష్ట్ర చర్యలతో పర్యావరణ శాఖ ఏపీ ప్రతిపాదనను వెనక్కి పంపింది. కేంద్ర జలశక్తిశాఖ, కేంద్ర జల సంఘం అభ్యంతరాలు తెలిపాయి.

## హైదరాబాద్‌లో న్యూఇయర్ వేడుకలు..

### పాల్గొన్న సీఎం రేవంత్, సినీనటుడు మనోజ్



- హైదరాబాద్‌లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు
- బేగంపేట ఐఏఎస్ క్లబ్‌లో సీఎం రేవంత్ హాజరు
- ప్రజలకు సీఎం నూతన సంవత్సర శుభాకాంక్షలు
- కార్యక్రమంలో సీఎస్ రామకృష్ణారావు, సీనియర్ ఐఏఎస్‌లు
- రాయదుర్గం మై హెూం భూజాలో మనోజ్ సందడి
- డైలాగ్‌లు, డ్యాన్స్‌తో యువతలో జోష్
- నగరవాసులకు సీపీ సజ్జనార్ న్యూఇయర్ విషెస్
- ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ: సజ్జనార్
- నూతన సంవత్సరంలోనూ పోలీసుల సేవలు కొనసాగింపు
- నగరంలో విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- పలు ప్రాంతాల్లో పోలీసుల కఠిన తనిఖీలు
- ఐటీ కారిడార్, ఓఆర్ఆర్ వద్ద ప్రత్యేక చెక్‌లు
- పార్టీలకు క్యాబ్‌లు వినియోగించాలని పోలీసుల సూచన

హైదరాబాద్:
బేగంపేటలోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**రాయదుర్గంలో సినీనటుడు మనోజ్ సందడి**

రాయదుర్గం మై హెూం భూజాలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సినీనటుడు మనోజ్ పాల్గొని సందడి చేశారు. ప్రజలకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. సినిమా డైలాగ్‌లు చెప్పి, డ్యాన్స్ చేసి యువతలో జోష్ నింపారు.

**నగరవాసులకు సీపీ సజ్జనార్ విషెస్**


హైదరాబాద్ సీపీ సజ్జనార్ నగర వాసులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నేరాల నియంత్రణలో గతేడాది ప్రజల నుంచి మంచి సహకారం ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల కోసమే పోలీసులు పనిచేస్తున్నారని.. తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వివరించారు. నూతన సంవత్సరంలో అందరికీ ఆయురారోగ్యాలు ఉండాలని ఆకాంక్షించారు. సచివాలయం సమీపంలో న్యూఇయర్ వేడుకలు చేసుకుంటున్న వారికి సజ్జనార్ శుభాకాంక్షలు తెలిపారు.

**నగరంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

నూతన సంవత్సర వేడుకల వేళ కొంతమంది నగరవాసులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడుతున్నారు. తార్నాక, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, మియాపూర్, చందానగర్, నాంపల్లి, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. పార్టీలకు వెళ్లేవారు డ్రైవర్‌ను ఏర్పాటు చేసుకోవాలని, లేదా క్యాబ్‌లను ఆశ్రయించాలని సూచిస్తున్నారు. ఐటీ కారిడార్, గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో 15 చోట్ల డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. నార్సింగి ఓఆర్ఆర్ టోల్‌గేట్ వద్ద పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాతే ఓఆర్ఆర్ పైకి వాహనాలను అనుమతిస్తున్నారు

## పర్యాటకంగా అగ్రస్థానంలో ఏపి

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కందుల



అమరావతి,డిసెంబర్31: 2026లో ఆంధ్రప్రదేశ్ పర్యాటకుల గమ్యస్థానంగా మారుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడం ద్వారా వచ్చే ఏడు ఎపిని అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ఈసందర్భంగా మంత్రి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కళలు, సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని.. వాటికి పునరుజ్జీవం వస్తుందని తెలిపారు. సినిమాటోగ్రఫీలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికామని, సామాన్యులకు సినిమాను చేరువ చేసేందుకు రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.


పేజి 2లో


## కాంగ్రెస్ విధానాలతో నేతన్నలకు అన్యాయం

### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సిరిసిల్ల,డిసెంబర్31 : కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో నేత కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అపారెల్ పార్క్‌లో తమ హయాంలో వచ్చిన రెండు పరిశ్రమలు మినహా ఇప్పటివరకు కొత్తగా ఒక్కటీ రాలేదని చెప్పారు.


మిగతాది 2లో


## ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించడం

### వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక




ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం,


పేజి 2లో ▶


## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

### పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల

హైదరాబాద్,డిసెంబర్31:
ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.




## ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం

### పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి డోలా




2లో

# పర్యాటకంగా అగ్రస్థానంలో ఏపి

2026లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేసేందుకు ప్రజలందరి దీవెనలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రతి పేదవాడి ఇంటా సుఖసంతోషాల వెలుగులు నిండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కందుల దుర్గేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించడం

**మొదటి పేజీ తరువాయి**

నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

# ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి**

ఒంగోలు,డిసెంబర్31(ఆర్ఎన్ఎ):జగన్ మాదిరిగా ప్రజలను మోసం చేయబోమని.. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని ఏపీ మంత్రి డీఎస్‌బీవీ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం రాజోలుపాడులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తోందని చెప్పారు.ప్రతి ఇంటికీ సంక్షేమంతో సీఎం చంద్రబాబు.. దేశానికే రోల్ మోడల్‌గా నిలిచారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రగతి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అందరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు.

# జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

## ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కెటిఆర్ ఆవేదన




హైదరాబాద్,డిసెంబర్31ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్యహంకారానికి పరాకాష్ట అని ఆయన సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు.

జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. త్రిపురకు చెందిన ఎంజెల్ చక్మ మరియు అతని సోదరుడు మైఖేల్ డెహ్రాడూన్‌లో ఉన్న సమయంలో, కొందరు దుండగులు వారి రూపంపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమానించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన ఆఖరి నిరసన. ఈ దాడి అనంతరం ఎంజెల్ తీవ్ర గాయాలతో దాదాపు 16 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆసుపత్రిలో కన్నుమూశాడు. అయితే ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వైవిధ్యంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఇలాంటి ఎంపిక చేసిన విద్వేషాలను భరించలేదని, ఇటువంటి విష సంస్కృతి దేశ మనుగడకే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాత్యహంకారం ఏ రూపంలో ఉన్నా దానిపై కఠిన విధానాలు పాటించాలని, బాధితుడికి న్యాయం జరగడం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, జాత్యహంకార వ్యాఖ్యలు మరియు హింసకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం స్పష్టమైన, కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇలాంటి ఘటనలు విడిగా జరిగేవి కావని, సమాజంలో ద్వేషం సాధారణీకరించబడుతుందనడానికి(ఔనీసపజ్గీ÷తిబı) ఇది ఒక హెచ్చరిక అని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక బీఎస్ఎఫ్ జవాను కుమారుడైన ఎంజెల్ చక్మ ఇలా జాత్యహంకారానికి బలికావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌తో పాటు పలువురు జాతీయ నేతలు ఈ ఘటనను ఖండించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

# నగరంలో మొదలైన తనిఖీలు

## డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న సిపి




హైదరాబాద్,డిసెంబర్31: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడికక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని,

అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే పక్రియను చేపడతామని హెచ్చరించారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

## పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల



ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

## నూతన సంవత్సరంలో మన్యం ప్రాంత గిరిజనులకు పవన్ ప్రత్యేక కానుక

పాతచిత్రం: గిరిజనులతో పవన్

అమరావతి: నూతన సంవత్సరంలో మన్యం ప్రాంత గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (%ఖుఋఅ ఋశ్రీఋఅ%)ప్రత్యేక కానుక ప్రకటించారు. గిరిజన మహిళలను గర్భస్రావాలు, రక్తహీనత నుంచి రక్షించేందుకు అరకులోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనం ఏర్పాటు చేయనున్నారు. ఏప్రిల్ నెలలో అడవితల్లి బాట కార్యక్రమం ప్రారంభోత్సవానికి వెళ్లిన సందర్భంలో కురిడీ గ్రామంలో పవన్.. గిరిజనులతో మాటా మంతి నిర్వహించారు.

అప్పుడు.. ఓ మహిళ రక్తహీనత కారణంగా గిరిజనులు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలను పవన్ దృష్టికి తీసుకువచ్చారు. జన్యుపరంగా వచ్చే సికిల్ సెల్ ఎనీమియా రుగ్మత గర్భిణుల ఉసురు తీస్తోందని వివరించారు. సమస్యకు పరిష్కారం చూపుతానని డిప్యూటీ సీఎం మాటిచ్చారు. ఆ మేరకు సికిల్ సెల్ ఎనీమియా నివారణపై వైద్య నిపుణులతో చర్చించారు. వారసత్వంగా వచ్చే ఈ వ్యాధి తీవ్రత రక్తమార్పిడి ద్వారా తగ్గించే అవకాశం ఉందన్న వారి సూచన మేరకు అక్కడ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నూతన సంవత్సర కానుకగా బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణం చేపట్టనున్నట్లు పవన్ ప్రకటించారు. ఈ బ్లడ్ బ్యాంకు భవనంలో అవసరాలకి అనుగుణంగా రక్తం నిల్వ చేసుకునేందుకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు. దీనికి సంబంధించిన నిధులను పవన్ కల్యాణ్, మరికొందరు దాతలు సమకూర్చనున్నారు. త్వరలోనే భవనం నిర్మించి అరకు ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానిస్తామని పవన్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 1,500 మంది సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు డిప్యూటీ సీఎం నిర్ణయం ఉపశమనం కలిగించనుంది.

# గోదావరి జలాల్లో 968 టీఎంసీల పరిరక్షణకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి**

గోదావరి, కృష్ణా? బోర్డులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అభ్యంతరం తెలిపాయి. జులై భేటీలో పోలవరం, బనకచర్ల అజెండాగా చేర్చడాన్ని తిరస్కరించాం. పోలవరం, నల్లమలసాగర్ డీపీఆర్‌కు ఏపీ టెండర్లు పిలవగానే సుప్రీంలో పిటిషన్ వేశాం. పోలవరం విస్తరణ పనులను నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కోరాం. గోదావరి జలాల్లో 968 టీఎంసీల పరిరక్షణకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. కేటాయించని వరదజలాలపై 2 రాష్ట్రాలను సంప్రదించాల్సిందే" అని ఉత్తమ్ తెలిపారు.

# కాంగ్రెస్ విధానాలతో నేతన్నలకు అన్యాయం

**మొదటిపేజీ తరువాయి**

25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తాము పార్క్ ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు. సంక్రాంతి లోపు వర్కర్ టూ ఓనర్ పథకం లబ్దిదారులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే 10 వేల మందితో నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, రూ.400 కోట్లతో అపారెల్ పార్క్ ఏర్పాటు చేసిది తామేనని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని కేటీఆర్ విమర్శించారు.




# విద్యా ప్రమాణాల పెంపుకు కు కృషి చేస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**●ఉపాధ్యాయుడు భోగా వెంకటసుబ్బయ్య పదవి విరమణ సభలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 31:
విద్యార్థులకు సంబంధించి అన్ని సదుపాయాలు కల్పించి మంత్రి నారా లోకేష్ విద్యా ప్రమాణాలు పెంపుకు కృషి చేస్తున్నారని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. భోగా వెంకటసుబ్బయ్య. పదవీవిరమణ సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి చమ్మర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ, విద్యామంత్రి నారాలోకేష్ విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు యూనిఫామ్ వంటి అన్ని సదుపాయాలు ఉచితంగాకల్పించి విద్యా ప్రమాణాలు పెంపుకు కృషి చేస్తున్నారన్నారు విద్యార్థులకు విద్యాభ్యాసం అనంతరం వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు



కల్పించాలని కూడా కృషి చేస్తున్నారన్నారు"పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి అన్నారుభోగా వెంకటసుబ్బయ్య విద్యార్థిని విద్యార్థుల ఉన్నతికి అంకిత భావంతో అహర్నిశలు సేవలందించారు. అందరి మన్ననలు పొందిన ఈ గొప్ప ఉపాధ్యాయుడికి మా హృదయపూర్వక అభినందనలు" అని పేర్కొన్నారు.విద్యా సేవలో అసాధారణ కృషి చేశారు. అర్ధరాత్రి కూడా పాఠాలు తయారు చేసుకుని, విద్యార్థులకు నాణ్య విద్యను అందించడంలో భోగా వెంకటసుబ్బయ్య ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి - 2 డాక్టర్ వల్లూరి బ్రహ్మయ్య ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ , ఉపాధ్యాయులు ఖాజా మోదిన్, రౌఫ్ భాష, సంధాని భాష పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు భోగా వెంకటసుబ్బయ్య ని సన్మానించారు. పాఠశాల



ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం సరస్సుగా సాగింది. విద్యార్థులు పాటలు, కవిత్వాలు ప్రస్తుతం చేసి ఆనందం అందించారు.ప్రజాసేవలో అంకిత జీవితం భోగా వెంకటసుబ్బయ్య కేవలం ఉపాధ్యాయుడు మాత్రమే కాదు, గ్రామీణ ప్రజల ప్రగతికి అంకితుడు. ఒంటిమిట్ట మండలంలో విద్య, సామాజిక సేవల్లో ఆయన కృషి అపారం. పదవీవిరమణ తర్వాత కూడా ప్రజాసేవలో ఆయన పాల్గొంటారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి, టిడిపి సీనియర్ నేత ఎస్వి రమణ, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, భోగ శంకరయ్య, భోగా శ్రీహరి, భోగా గీతాదేవి, కట్టా సుబ్బరాయుడు తుమ్మలగుంట ఈశ్వరయ్య, రోశయ్య, బుజ్జి, ఎంపీటీసీ సుంకేసుల భాష, గజ్జల శ్రీనివాసుల రెడ్డి, చింతగింజల సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ నరసింహులు కత్తి చంద్ర, టిడిపి నేతలు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి,డిసెంబర్:31
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%"
%నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, శాంతి సౌభాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గత వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత



పక్కనపెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి, నిలిపివేసిన సంక్షేమ పథకాలను పునఃప్రారంభించి, పేదల జీవితాల్లో మళ్లీ వెలుగులు నింపాలని ఈ నూతన సంవత్సరంలో కోరారు. ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని, అనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# మండల ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుంటాం.

**●ఒంటిమిట్ట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నర్సయ్య**

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 31:
ఒంటిమిట్ట మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృత నిశ్చయంతో పార్టీల ప్రమేయం లేకుండా తెలుగుదేశం పార్టీ పక్షాన పనిచేస్తామని తెలియజేస్తూ, మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను మండల టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య తెలుపడం జరిగింది. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, 20 25 సంవత్సరములో అనేక సమస్యలు అధికారుల



ముందుకు వచ్చినప్పటికీ కొన్ని సమస్యలు సాంకేతిక కారణాలతో పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ముఖ్యంగా రెవిన్యూ శాఖ పరిధిలో గత జగన్ రెడ్డి ప్రభుత్వ హయాం నుండి సులువుగా పరిష్కరించాల్సిన అనేక సమస్యలు రాజకీయ కారణాలతో పరిష్కారానికి నోచుకోలేదని కొమరా వెంకట నరసయ్య అన్నారు. సామాన్య ప్రజల కోసం ప్రభుత్వం అందించే అన్ని రకాల పథకాల ద్వారా అందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందే విధంగా 2026 సంవత్సరంలో చంద్రబాబు గారి ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యాచరణ పథకాన్నిరూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సాంకేతిక కారణాలు చూపిస్తూ దాటవేత ధోరణితో అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం వల్ల పార్టీ కార్యక్రమాలు సామాన్య ప్రజలకు అందుబాటు కావడం లేదన్నారు.పార్టీ పరంగా తమ దృష్టికి వచ్చిన సమస్యను ఆ శాఖల అధికారులకు తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను కొమరా వెంకట నరసయ్య తెలిపారు.

# మదనపల్లి ప్రజల ఆకాంక్ష మదనపల్లి జిల్లా





**మదనపల్లిని జిల్లాగా ప్రకటించాలని, బి ఎస్ పి , సిపిఐ ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**

జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-
చంద్రబాబు నాయుడు గారు అధికారంలో లేనప్పుడు మదనపల్లి మినీ మహానాడులో మరియు ఎన్నికల ప్రచారంలో పుంగనూరు, పీలేరు, తంబళ్లపల్లి మరియు మదనపల్లి నియోజకవర్గాలతో మదనపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి ఇప్పుడు తన కుటిల రాజనీతితో దుర్బుద్ధితో మదనపల్లి ప్రజలను వెన్నుపోటు పొడిచారు. అటు రాజంపేట మరియు రాయచోటి కోడూరు ప్రజలను కూడా ఏ మార్చడం తో పాటు అన్నమయ్య జిల్లాను విచ్ఛిన్నం చేసి జిల్లా కేంద్రం మదనపల్లి గా మార్చిన ఘటనపై బీఎస్పీ మరియు సిపిఐ పార్టీ మరియు ఇతర నాయకులు కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద సంఖ్యలో ధర్నాకు దిగారు. సిపిఐ అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ మీ రాజకీయాలకు పావులుగా జిల్లా కేంద్రాలు మార్పు చేస్తూ పోతే వచ్చే ప్రభుత్వం మదనపల్లి కేంద్రాన్ని రాయచోటికి మార్చదన్న గ్యారెంటీ ఏమిటి ఇలాగే కొనసాగుతూ పోతే సుపరిపాలన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించాడు. అందుకే వెంటనే మాట ఇచ్చిన ప్రకారం నాలుగు నియోజకవర్గాలతో మదనపల్లి కేంద్రంగా మదనపల్లె జిల్లాను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే కూటమి నాయకులు జిల్లా సాధించామని చంద్రబాబు నాయుడు వీరుడు సూర్యుడు అని పాలాభిషేకాలు స్థానిక పాఠశాలలు నిర్బంధంగా సెలవు ప్రకటించి ర్యాలీలు విజయోత్సవాలు ఎలా జరుపుకుంటారని విమర్శించారు.


# ఉత్తర ద్వారం దర్శనతో పునర్జన్మ ఉండదని మెక్షం లభ్యం.

**●భక్తులకు కోటి జన్మల పుణ్య ప్రదాయం...**
**●దేవతలు అందరూ దివి నుంచి భూవికి వస్తారని అందుకే ముక్కోటి ఏకాదశి పేరు.**
**●ఉత్తర ద్వారమే వైకుంఠ ద్వారం.**
**●ముక్కోటి అంటే 33 కోట్ల దేవతలని ఉద్దేశించి.**
**●ముక్కోటి దినం మహిమాన్విత దినం.**
**●విష్ణుమూర్తి గరుడ వాహనదారుడై ఉత్తర ద్వారానే భక్తులకు దర్శనం.**
**●యోగనిద్ర నుంచి మేల్కొని విష్ణు ,శ్రీదేవి, భూదేవిలు ఈ దినం వైకుంఠానికి తిరిగి వచ్చారట....**

కుందుర్పి, డిసెంబర్,31,జనసముద్రం న్యూస్
ఉత్తర ద్వారంచే భక్తులు మహావిష్ణువు ను దర్శించుకొంటే వారికి పునర్జన్మ ఉండదని మెక్షం లభ్యం అవుతుందిని పురాణాలు చెబుతున్నాయి. వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ దినం చెన్నకేశవ, విష్ణుమూర్తి, కలియగా వెంకటేశ్వరుడిని,పరమేశను ఎవరైతే భక్తులు భక్తిశ్రద్ధలతో నియమనిస్తితో కొలిచి ఉత్తర ద్వారం ప్రవేశించి స్వామి వారిని దర్శిస్తారో వారికి పునర్జన్మ ఉండదని మెక్షం లభ్యం అవుతుంది అని పురాణాలు చెబుతున్నాయి. ఈ దరశనం చేసిన





పుణ్యప్రదాయం, సర్వపాపాల పరిహారం చెందుతాయని మోక్షం లభిస్తుందని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం కలదు. మంగళవారం మండల కేంద్రమైన కుందుర్పిలో కోట లక్ష్మీనరసింహ, పేట చెన్నకేశవ, కొధండ రామ స్వామి ఆలయాలలో ఆశాడ శుద్ధ ఏకాదశి సందర్భంగా. వైకుంఠ ముక్కోటి ఏకాదశి నా స్వామివారికి విశేష పూజ కార్యక్రమాలు అర్చకులు కార్తీక సుబ్రహ్మణ్యం శాస్త్రిలు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలత స్వామి వారికి వివిధ రకాల పూలమాలతో పీతాంబరాలతో సుందరంగా అలంకరించారు. చెన్నకేశవ విష్ణుమూర్తి కోదండరామ లక్ష్మణ సీత వెంకటేశ్వర భూదేవి శ్రీదేవి విగ్రహాలను భక్తులను తెల్లవారుజామున 5 గంటలకే పూజలు కార్యక్రమాలు చేసి తమ భక్తి భవాని నియమనిస్తే భక్తిశ్రద్ధలతో చాటుకున్నారు. అంతకుముందు ఆలయాలను మామిడి అరటి కొబ్బరి పచ్చని తోరణాలతో శోభాయమానంగా ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయంలో అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో భక్తి గీతాలు అనిపించి భజన కార్యక్రమాలు చేపట్టారు. చెన్నకేశవ విష్ణుమూర్తి పేట లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని భక్తులు వరుస క్రమంలో నిలిచేలా భారలు తిరేలా కిటకిటలాడారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి అర్చకులు, ఆలూరి,



నరేష్ మహేష్ సర్పంచ్ భర్త రామమూర్తి గ్రామస్తులు పాల్గొన్నారు. యోగ నిద్రలోకి వెళ్లిన విష్ణువు కార్తీక శుద్ధమే ఏకాదశి రోజు యోగనిద్ర నుంచి మేల్కొని శ్రీదేవి భూదేవి సమేతంగా ఏకాదశి రోజు వైకుంఠనికి తిరిగి వచ్చారట. అప్పుడు ముక్కోటి దేవతలు ఉత్తర ద్వారం చెంత నిలిచి స్వామి దర్శనం చేసుకున్నారని ఈ కారణంగా అన్ని ముక్కోటి ఏకాదశి పెద్దలు పిలుస్తుంటారని చెబుతారు. విష్ణుమూర్తి గరుడ వాహనదారుడై ఉత్తర ద్వారాన భక్తులకు దర్శనం ఇస్తారు. ముక్కోటి అంటే 33 కోట్ల దేవతలని ఉద్దేశించి.ఈ ధనుర్మాసంలో ఇటువంటి ఏకాదశలో మాసానిక రెండు ఏడాదికి 24 అధికమాసం అయితే 26 వస్తాయి. అప్పటి స్వర్గ ద్వారాలు నుంచి ప్రవేశించి ధనుర్మాసంలో ప్రారంభం నుంచి తెరిస్తాయని పురాణ వచనం. ఆరు నెలల రాత్రి దీని ప్రకారం దేవతలు వైకుంఠ ఏకాదశి నాడు ధక్షణాయనం ఉత్తర ద్వారం పుణ్యానికి చీకటి రాత్రి వెలుగు పగటికి వచ్చారు. ఈ దివ్య సుందర రూపిని దర్శించుకోవడం దేవతలందరూ దివి నుంచి భూమికి వస్తారని అందుకే ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చింది. ఉత్తర ద్వారమే వైకుంఠ ద్వారం విష్ణుమూర్తి సన్నిధిలో ఆవు నెయితో దీపం వెలిగిస్తే సర్వపాపాలు హరించి అజ్ఞానమనే చీకట్ల తొలగించేలా విముక్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

# అన్నమయ్య జిల్లా మదనపల్లెలో విషాదం: పాము కాటేసి తండ్రి మృతి కొడుకు పరిస్థితి విషమం



జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-
అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలంలో బుధవారం ఉదయం విషాదకర ఘటన వెలుగు చూసింది. మదనపల్లికి చెందిన ఓ రాజకీయ నాయకుడి మామిడి తోటలో 40ఏళ్లుగా తోటకు కాపలా ఉంటున్న చౌడేపల్లి మండలం, బోయకొండ ఎండపల్లికి చెందిన, ఎరుకల నరసింహులు(56), అతని కొడుకు రాజు(36)లతో పాటు వారి కుటుంబీకులు మరో ఆరుగురు ఉండేవారు. మంగళవారం తోటకు ఆనుకుని వెళుతున్న వంకకు చేపల వేటకు మంగళవారం వెళ్లగా ఓ పాము కాటేసింది. దీంతో నరసింహులు మృతి చెందగా అతనికొడుకు రాజు పరిస్థితి విషమంగ ఉంది.

# మదనపల్లి టేకులపాళ్యం ఘాట్ రోడ్డులో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల సామాగ్రిని ట్రాక్టర్ బోల్తా: ఇద్దరు తమిళ కూలీల పరిస్థితి విషమం


జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-
అన్నమయ్య జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాలు ఏర్పాటు కోసం ఇనప సామాగ్రిని తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు తమిళ కూలీలు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. బుధవారం సాయంత్రం జరిగిన ఘటనకు సంబంధించి, స్థానికుల కథనం. మదనపల్లి మండలం, బొమ్మన చెరువు గ్రామం, టేకులపాళ్యం వెళ్లే ఘాటు రోడ్డులో ట్రక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తమిళులు తీవ్రంగా గాయపడి కోమాలోకి చేరుకున్నారు.





# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అక్కయ్య బుట్టి.

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31.
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం నూతన సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా మాల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి అక్కయ్య బుట్టి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి ఆనందం ఆరోగ్యం సౌభాగ్యాలు తీసుకురావాలని కోరుకున్నారు.
గత ప్రభుత్వంలో రద్దు అయిన దళిత బహుజనుల కొరకు ఏర్పాటుచేసిన కార్పొరేషన్ల ద్వారా నిధులను విడుదల చేయకపోవడంతో వారి స్వయం ఉపాధి లేక ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు.
ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోనైనా మాల కార్పొరేషన్ ద్వారా నిధులను విడుదల చేసి వారి అభ్యున్నత కొరకు పాటుపడాలని కోరుకుంటున్నారు. గత ప్రభుత్వంలో రద్దయిన సంక్షేమ సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించి వారి అభ్యున్నతి కొరకు వారి జీవితాలలో వెలుగులు నింపాలని తెలిపారు. దళితుల అభ్యున్నతి కొరకు పోరాటాలు చేసే సంఘాలకు, రాజకీయ పార్టీలకు మాల ఐక్య వేదిక తరపున వారి పోరాటాలలో పాల్గొనటానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. ప్రజల పక్షాన పోరాట కొనసాగుతుందని మాల ఐక్య వేదిక ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# స్వామిత్వ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ

**మండల కన్వీనర్ మేడా శంకర్**

సత్య సాయి జిల్లా కదిరి తాలూకా తలపుల మండలం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31





కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ సూచనల మేరకు ఈ రోజున తలుపుల మండలం పెద్దన్నవారిపల్లె గ్రామంలో జరిగిన స్వామిత్వ కార్యక్రమంలో పాల్గొని ఆ పథకం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడం జరిగింది.దానితోపాటు పెన్షన్ గురించి మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు గాను ఒక పెన్షన్ దారునికి ఒక 1,50,000/-వేల రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగింది. కానీ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతినెల 4000 రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాల గాను 2,40,000/- వేల రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది కాబట్టి గత ప్రభుత్వానికి మన కూటమి ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసం 90,000/- రూపాయలు ఉందని ఈ సమావేశంలో క్షుణ్ణంగా ఈ సమావేశంలో వివరించడం జరిగింది...

అమ్మ ఒడి-తల్లికి వందనం

గత ప్రభుత్వం అమ్మబడిపేరుతో కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే ఇవ్వడం జరిగింది. కానీ మన కూటమి ప్రభుత్వంలో కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నారో వారి అందరికీ తల్లికి వందనం పేరుతో ఇవ్వడం జరిగింది...

రైతు భరోసా-అన్నదాత సుఖీభవ

గత ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఒక్కో రైతుకి 7500 చొప్పున ఇవ్వడం జరిగింది.. కానీ మన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో ఒక్కో రైతుకి 14 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది.ఈ విధంగా ప్రతి పథకంలో కూడా ఎంతో వ్యత్యాసంతో ప్రజలకు గత ప్రభుత్వం మోసం చేసిన విషయాన్ని వివరిస్తూ మనకూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను అభివృద్ధిని సవివరంగా వివరించడం జరిగింది...

## సమాజానికి మానవత్వ పాఠం వృద్ధులకు చేయూతనిచ్చిన నారాయణ విద్యార్థులు..

జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:31



తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంచడానికి ఏ జి ఏమ్ షేక్ అలీషాగారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సర్వీస్ క్లబ్ లైఫ్ స్కిల్స్ లో భాగంగా ప్రిన్సిపాల్ నందకుమార్ విద్యార్థులతో కలసి మళ్ళంపూడిలో ఉన్న వృద్ధాశ్రమమును సందర్శించారు. అనంతరం అక్కడ ఉన్న వృద్ధులకు వస్త్రాలు, పండ్లు పంపిణి చేశారు. చదువుతో పాటు ఇలాంటి సేవా లక్షణాలు అలవర్చుకొని సాధ్యమైనంత వరకు సహాయం చేయాలనీ ఏ జి యేమ్ అలీషా విద్యార్థులకు తెలియజేయగా, ప్రిన్సిపాల్ నందకుమార్ వారిని అభినందించారు.

ఈ కార్యక్రమములో అర్ ఎస్ టి రాధాకృష్ణ , సాఫ్ట్స్కిల్ మెంటార్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్స్ వెంకటరమణ,దివ్య శ్రీ, ఏవో ఆనంద్ కుమార్, ఏడి హరీష్, మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీనివాసుని గ్రామోత్సవం.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 31 ద్వారకాతిరుమల.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు బుధవారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు.తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు.అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

# నట్టల ముప్పు నుంచి ప్రజలకు ఊరట

**●హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో విస్తృత నివారణ కార్యక్రమం**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా డిసెంబర్31



వర్షాకాలం వలన నట్టల విపరీత పెరుగుదలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని గ్రామ పరిధిలో నట్టల నివారణకు విస్తృత స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజల ప్రాణారోగ్యాలను కాపాడాలనే లక్ష్యంతో గ్రామ పంచాయతీ, పశు సంవర్ధక శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గ్రామంలోని నివాస ప్రాంతాలు, కాలువలు, చెరువుల చుట్టుపక్కల ప్రాంతాలు, పశువుల షెడ్లు, వ్యవసాయ భూముల సమీపంలో నట్టలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి శాస్త్రీయ పద్ధతిలో మందుల పిచికారీ చేపట్టారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు నట్టల వల్ల తీవ్రంగా ప్రభావితమవుతున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

నట్టల కారణంగా చర్మ వ్యాధులు, రక్తస్రావం, జ్వరం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం చేయరాదని ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా నట్టల పెరుగుదలను అరికట్టవచ్చని అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ముఖ్యమని, వర్షాకాలంలో వ్యాధుల నివారణకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించి, శుభ్రత పాటించడం ద్వారా గ్రామాన్ని ఆరోగ్యకరంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ అంబి రాజేష్, జూనియర్ వెటర్నరీ బత్తిని క్రాంతి కుమార్,మాజీ సర్పంచ్ పొలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల సాయి బాబా, వార్డ్ మెంబెర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన కూటమి నాయకులు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 31 ద్వారకాతిరుమల.



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆదేశాల మేరకు ద్వారకాతిరుమలలో బుధవారం ముందుగానే పెన్షన్లు , రెండు స్పాజ్ పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజీ, ద్వారకాతిరుమల మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి ) ,సర్పంచ్ కుంటం స్వర్ణలత, జనసేన పట్టణ అధ్యక్షులు కోట అంజిబాబు, బీజేపీ పట్టణ అధ్యక్షులుమెట్టపల్లి మాణిక్యాలరావు, టీడీపీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు రావు, ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు, వీసం నాగు ,తాటి చిన్ని బొండాడ స్వామి, కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పాటు చేసిన సందర్బంగా మదనపల్లి లో కృతజ్ఞత ర్యాలీ

జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-





రాష్ట్రంలో జిల్లా ల పునర్విభజన పూర్తి అవ్వడంతో తుది జిఓ తో అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెలో చేయడంతో మదనపల్లిలో సంబరాలు జరిగాయి. కూటమి నాయకులు టిడిపి, జనసేన మరియు బిజెపి నాయకులు మరియు ప్రజల సహకారంతో కలెక్టర్ ఆఫీస్ మరియు మిషన్ కాంపౌండ్ నుంచి స్థానిక బెంగళూరు బస్టాండ్ వరకు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు ఇందులో ముఖ్య నేతలు స్థానిక ఎమ్మెల్యే ఎం షాజహాన్ భాష మరియు పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు మరియు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలతో మదనపల్లె మార్మోగింది.

## మదనపల్లిలో ఏర్పాటు అయిన అన్నమయ్య జిల్లా కార్యాలయం కొత్త బోర్డులు

జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-

మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా బుధవారం ఉదయం ఏర్పాటయింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆఫీసుకు రాను ఉండడంతో కలెక్టరేట్ కొత్త స్టికర్ బోర్డులను తొలగించి అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ బోర్డు కనిపించేల స్టిక్కర్లను తొలగించారు.దీంతో మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా రూపుదిద్దుకోవడం జరిగింది. బుధవారం నుంచి కొత్త జిల్లా మదనపల్లె నుండి కలెక్టర్ ఎస్పీ ఇతరత్రా కార్యకలాపాలు సాగనున్నాయి.

## కష్టపడే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు..!

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి..!**

జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31



తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానంతో గుర్తింపు ఉంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను వివరించి, స్థానిక సమస్యలను యాప్ ద్వారా పార్టీకి తెలియజేసిన బూత్, యూనిట్, క్లస్టర్, గ్రామ, వార్డు ఇంచార్జ్ లకు, నాయకులు, కార్యకర్తలకు బుధవారం పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది జూలై మాసంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం కార్యకర్తల సమిష్టి కృషితో మాచర్ల నియోజకవర్గం టాప్ -5 లో నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. పార్టీ ఉన్నతి కోసం పాటుబడే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 116 మందికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సంతకం చేసి పంపిన ప్రశంస పత్రాలను కార్యక్రమంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యను పరిష్కరించుట కొరకు తహసిల్దార్ తో పాటు వెళ్లిన కూటమి నాయకులు






సత్యసాయి జిల్లా కదిరి తాలూకా తలుపుల మండలం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31

తలుపుల మండలం గొల్లపల్లి తాండ దగ్గర రోడ్డు విస్తరణకు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందడంలో వాళ్లకు ఉన్నటువంటి సందేహాలను తహసిల్దార్ గారు అధికారికంగా జరిగిన ఆర్థిక లావాదేవీలను వివరించడం జరిగింది.సాగులో ఉన్న రైతుల భూములను వేరే వారు తమ పేరిట ఆన్లైన్ చేయించుకోవడం వల్ల అసలైన లబ్ధిదారులకు నష్టపరిహారం అందడం లేదని ఎమ్మార్వో గారికి మండల కన్వీనర్ మేడా శంకర్ వివరించడం జరిగింది అందుకుగాను అసలైన లబ్ధిదారులకి న్యాయం చేకూరుస్తామని ఈ కార్యక్రమంలో హామీ ఇవ్వడం జరిగింది అందుకు గొల్లపల్లి తండావాసులు అందరూ సంతోషం వ్యక్తం చేయడమైనది.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ దేరంగుల గంగరాజు, గౌడ సంఘం మండల అధ్యక్షులు శ్రీశైలం గౌడ్, యూనిట్ ఇన్చార్జ్ ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షులు జయరాం నాయక్ ,బూత్ కన్వీనర్ నారాయణ నాయక్,మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల రెవెన్యూ సిబ్బంది మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన





**రాష్ట్ర అధ్యక్షులు, పాణ్యం సుబ్రమణ్య స్వామి**

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జనవరి, 01,

ఆంధ్ర ప్రదేశ్ నూతన సమీకరణ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశి నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్/ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి . ఇ.ఏ, రాష్ట్ర అధ్యక్షులు/జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ ఉద్యోగుల అందరికీ అలాగే జే డీ యు ఎస్ జాతీయ కమిటీ బృందానికి/అంతర్జాతీయ స్థాయిలో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు దాతలుగా ముందుకు వచ్చి అన్నదానం మరియు వస్తు దానం జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్న దాతలకు మరియు జీవనజ్యోతి ఆనంద నిలయ శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం దినదినాభివృద్ధి కొరకు ప్రత్యేకంగా కోరుకునే ప్రతి ఒక్కరికి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రత్యేకంగా తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చిరుమామిళ్ల మధుబాబు.

జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31



పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు తెలుగు రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన కాలపు మధుర స్మృతులతో , సరికొత్త ఆశయాలతో అడుగుపెడుతున్న ఆంగ్ల నూతన సంవత్సరం లో మీ జీవితాలలో సరికొత్త వెలుగులో నింపాలని కోరుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు మరియు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు గారి జన్మదిన వేడుకలు

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31**

బుధవారం టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు జన్మదినం సందర్భంగా మెట్ పల్లి పట్టణం లో కాంగ్రెస్ కార్యాలయం లో ప్రత్యేకంగా తయారుచేసిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ,ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి సహకారంతో కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలో అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీ



చెక్కులు అందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామాలు, వార్డులు, పట్టణాలు ఇలా అన్ని ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారని అన్నారు. నియోజవర్గంలో అపరిష్కృత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు అన్ని రకాల సహకారం అందిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి ఆయనకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి తాము సైతం భాగస్వాములు అవుతుండడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,పాతధాంర జ్ పల్లి ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేశ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, మామిడి రాజశేఖర్,ఎండి జాఫర్, మొగిలి రాజేందర్,బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్,అయ్యప స్వాములు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణం లో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

2026 నూతన ఆంగ్ల సంవత్సరం మరో ఒక రోజులో రానున్న నేపథ్యంలో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి. ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు అదే సమయంలో డిసెంబర్ 31 రాత్రి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం



కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు మద్యం సేవించి వాహనాలు నడపడం రహదారులపై అల్లరి అనవసరమైన గొడవలు శబ్ద కాలుష్యం కలిగించే కార్యకలాపాలు నిర్వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యమని పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని కోరారు.

# ఫౌండేషన్ సేవలు మరింత విస్తరిస్తాం

**- సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్**

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31 మెట్ పల్లి :**

పేదలకు సాయం చేయడానికి ఫౌండేషన్ సేవలను మరింత విస్తరిస్తామని మెట్ పల్లి సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మెట్ పల్లి సైనిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన పుసులూరి నవ్య అను మహిళ సహకారంతో రోడ్డు పక్కన ఉండే అభాగ్యులకు చలికాలంలో రక్షణగా దుప్పట్లను





పంపిణీ చేశారు. అలాగే మరికొన్ని నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. అలాగే మెట్ పల్లి పెద్దమ్మ దేవాలయం వద్ద ఉన్న గోశాలకు నెలకు సరిపడా పశుగ్రాసం అందించారు. ఈ సందర్భంగా సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలని ఉద్దేశంతో ఫౌండేషన్ స్థాపించడం జరిగిందన్నారు. ఫౌండేషన్ తో పాటు కొంతమంది ఉదార స్వభావంతో అందిస్తున్న ఆర్థిక సహాయంతో శివ కార్యక్రామాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ సేవలను మరింత విస్తరించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సైనిక్ ఫౌండేషన్ సభ్యులు పోతుగంటి వినోద్, మిట్టపల్లి కార్తీక్, కోయల్కర్ హరీష్, కురుమ శెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారుల నిర్లక్ష్యంతో100% లక్ష్యానికి దూరమైన బెస్ట్ అవైలబుల్ విద్య... బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

పథకానికి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఎస్సీ కార్పొరేషన్ అధికారుల విముఖత
ధరాఖాస్తు పరిశీలనలో ఆలస్యం, సీట్ల కేటాయింపులో అనవసర జాప్యం, పర్యవేక్షణ లోపం బాధ్యత తీసుకునే అధికారుల లేమి వంటి కారణాల వల్ల అనేకమంది బెస్ట్ అవైలబుల్ పథక ప్రయోజనాన్ని కోల్పోయారు ఇది రాజ్యాంగబద్ధంగా కల్పించబడిన సమాన విద్య హక్కుకు విరుద్ధమని ఈ విద్యా సంవత్సరంలో నష్టపోయిన పిల్లల విషయంపై ఆన్లైన్ లో మెయిల్ ద్వారా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్
సంబంధించిన మంత్రికి పిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, సంఘాల నాయకులు
పేద విద్యార్థులకు ప్రైవేట్ విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన బెస్ట్ అవైలబుల్ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు ఎస్సీ వెల్ఫేర్ అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారిపోవడంతో ఎస్సీ కులానికి చెందిన పేద





విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన పేద విద్యార్థులను ఎంపిక చేసిన ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించడం ఈ పథకం ఉద్దేశం. అయితే ఈ పథకం ద్వారా అర్హులైన వారికి ఆయా ప్రైవేట్ పాఠశాలలకు ఎంపిక చేసి పాఠశాలకు పంపవల్సి ఉంటుంది. అయితే 2025/ 26 సంవత్సరానికి సంబంధించి సీట్లు భర్తీ కాకుండా అలాగే మిగిలిపోవడంతో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను ఎంపిక చేసి ప్రొసీడింగ్ ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే సైతం లెటర్ ఇవ్వగా అవన్నీ ఖాతరు చేయకుండా దరఖాస్తు పరిశీలనలో నిర్లక్ష్యం, సీట్ల కేటాయింపులో జాప్యం చేస్తూ బాధ్యత తీసుకోవలసిన అధికారులే సంబంధం లేనట్టు వ్యవహరించి అర్హులైన విద్యార్థులకు ప్రస్తుత సంవత్సరం చదువుకు దూరం చేసినందుకు ఎస్సీ వెల్ఫర్ జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధించిన బెస్ట్ అవైలబుల్(%దీూూ%) పథకం అమలులో జరిగిన వైఫల్యం పై తక్షణమే స్వతంత్ర విచారణ జరిపి దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని భవిష్యత్తులో ఇలాంటి వైఫల్యాలు పునరావృతం కాకుండా స్పష్టమైన గడువులు, బాధితులు నిర్ణయించాలని సంబంధించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కీ బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పిర్యాదు చేయడం జరిగింది.

# ఎంపి మిథున్ రెడ్డీ మూడు జిల్లాలకు ప్రాతినిధ్యం- అరుదైన రికార్డు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 31:-**

మూడు జిల్లాలకు రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి ప్రాతినిధ్యం వహించనున్నారు.
రాజంపేట పార్లమెంటు స్థానం మూడు జిల్లాలకు విస్తరించే దిశగా కూటమి ప్రభుత్వం అన్నమయ్య జిల్లాను విడగొట్టింది.నూతన సంవత్సరం, 2026 నుంచి రాజంపేట లోకసభ లోని శాసనసభ స్థానాలు అయినా మదనపల్లి, పుంగనూరు, తంబళ్లపల్లి, పీలేరు,



రాయచోటి నియోజకవర్గాలు అన్నమయ్య గా మరోవైపు రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లా లోకి, ఇంకో వైపు రాజంపేట నియోజకవర్గం ను వైయస్సార్ కడప జిల్లాలోకి చేరనున్నాయి.దీంతో మూడు జిల్లాకు రాజంపేట పార్లమెంటు చేరనుంది. కాబట్టి ఎంపీ మిథున్ రెడ్డి మూడు జిల్లాలకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

# ఏసిపి కార్యాలయం ఏర్పాటు చేయడం హర్షనీయం

**మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు**

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్**

ఆమనగల్లు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఆమనగల్లు మండల కేంద్రంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవిల కృషితో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు అన్నారు. నాలుగు మండలాలకు ప్రధాన కూడలి అయిన ఆమనగల్లు మండల కేంద్రంలో ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో అతి త్వరలో సబ్ రిజిస్టర్, ఎస్టివో, అన్ని డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. డివిజన్ కార్యాలయం ఏర్పాటుతో ఈ ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని




చెప్పారు. కార్యక్రమంలో తోట శ్రీను, మాజీ కోఆప్షన్ మెంబర్ ఖాదర్ ఖాద్రి, కృష్ణ నాయక్, పూసల సత్యం, మల్లేష్ నాయక్, చెన్నారెడ్డి, మైసయ్య, కుమార్ గౌడ్, శ్రీను నాయక్, ఖాదర్, హాలీం, నాజర్, రఫీ, వాటర్ బాబా, మహేష్, పాతకోట రాజు, గౌస్, ఎంగలి ప్రసాద్, జైపాల్ తదితరులు పాల్గోన్నారు

# నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి రాజీనామా

**వొడ్నాల యజ్ఞేశ్ రాజీనామాను ఆమోదించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

తన వ్యక్తిగత కారణాలతో చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి వొడ్నాల యజ్ఞేశ్ రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి కి పంపించారు. రాష్ట్ర అధ్యక్షుని ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ వెంటనే రాజీనామాను ఆమోదించారు. ఈ సందర్భంగా కరీంనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని, త్వరలోనే నూతన అధ్యక్షుడి ఎంపిక చేస్తామని తెలిపారు. యువజన కాంగ్రెస్



TELANGANA PRADESH YOUTH CONGRESS
OFFICE 31, GANDHI BHAVAN NAMPALLY HYDERABAD 001

PEDDELLY TEJASWINI PRAKASH
Incharge of Karim nagar District,
State general Secretary, youth Congress
Telangana

Date:31.12.2025

PRESS NOTE
Acceptance of Resignation Letter

To,
Vodnala Yagnesh
Choppadandi Assembly
Youth Congress President

Dear Vodnala Yagnesh,

This is to Acknowledge and Accept your Resignation as Assembly Youth Congress President, Effective immediately with the Approval of State President Jakkidi Shiva Charan Reddy Garu

We Appreciate your contributions and wish you the best in your future endeavors.

P. Tejaswini

PEDDELLY TEJASWINI PRAKASH
Incharge of Karim nagar District,
State general Secretary, youth Congress
Telangana

రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో, బోయినపల్లి మండల అధ్యక్షులు అనిల్, రామడుగు మండల అధ్యక్షుడు పరుశురాం గౌడ్, చొప్పదండి మండల అధ్యక్షుడు అఖిల్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గోల్కొండ రాజు, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ యాదవ్ మరియు దిలీప్ పాల్గొన్నారు.

# జనసముద్రం న్యూస్ పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలి**

**జన సముద్రం న్యూస్ : డిసెంబర్ 31 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ చాంబర్ ఆవరణలో బుధవారం రోజు జనసముద్రం న్యూస్ దిన పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికలు ప్రజల కోణంలో వార్తలు రాయాలన్నారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తేవాలన్నారు. నాలుగు దిక్కుల సమాచారం ఎక్కడ ఏం జరిగిన పత్రికల ద్వారానే వెలుగులోకి వస్తుందని పత్రికలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా, ప్రజల సమస్యలు తెలుసుకొని, ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లే లాగా వార్త కథనాలను రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో జన సముద్రం న్యూస్ దిన పత్రిక పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ బొబ్బిలి సత్యనారాయణ , బొల్లబత్తుల రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

మండలంలోని ఆర్నకొండ గ్రామంలోని, అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, బుధవారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి లఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలతో, పలువురుని



ఆకట్టుకున్నారు. అనంతరం నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# భరత్ లో ఘనంగా ప్రారంభమైన సైన్స్ ఎక్స్పో..

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

భరత్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ పట్టణ సీఐ రమేష్ ప్రైవేట్ విద్యా సంస్థ అధ్యక్షులు బి సూర్యనారాయణ...



# 2025 సంవత్సరం వీడ్కోలు చెప్తూ

## శాంతియుత వాతావరణం లో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలి

- నూతన సంవత్సర శు భాకాంక్షలు..
- కొత్తగూడెం భద్రాచలం అడ్వైజర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్

జన సముద్రం ప్రతినిది :
2026 నూతన ఆంగ్ల సంవత్సరం మరో ఒక రోజులో రానున్న నేపథ్యంలో భువనగిరి పట్టణంలో ప్రజలకు కొత్తగూడెం అడ్వైజర్ పిసిసి ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్. ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు అదే సమయంలో డిసెంబర్ 31 రాత్రి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు మద్యం సేవించి వాహనాలు నడపడం రహదారులపై అల్లరి అనవసరమైన గొడవలు శబ్ద కాలుష్యం కలిగించే కార్యకలాపాలు నిర్వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా



వ్యవహరించాలని పిలుపునిచ్చారు ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యమని పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని కోరారు.

# నూతన డివిజన్ మహిళా కమిటీ నియామకం

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...





తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క గారి ఆదేశాల మేరకు మధిర పట్టణంలో 11, 12, 19 డివిజన్ లలో మహిళా కమిటీ ని ఇంచార్జ్ రంగా శ్రీను ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవటం జరిగింది.. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్11, 12 డివిజన్ అధ్యక్షులు మోదుగు బాబు,గద్దల విజయ,గద్దల రాజా, తన్నీరు రామకృష్ణ మరియు ఆ డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు

# రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసిన రెవిన్యూ సిబ్బంది

జనసముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
అశ్వారావుపేట మండలంలో రాత్రి పగలు తేడా లేకుండా ఎటువంటి అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ ఇసుక దందా ఎన్ని పేపర్లు ఎన్ని టీవీ ఛానల్ లో ప్రచురితమైన పట్టించుకోని అధికారులు రోజురోజుకు మితిమీరిపోయి మమ్మల్ని ఆపేది ఎవర్రా అంటూ ఇసుక సదందా నడిపిస్తున్న ఇసుకాసురులను ఎట్టికేలకు రెండు ట్రాక్టర్లు పట్టుకున్న తాహసిల్దార్ సిహెచ్ రామకృష్ణ



ఇకనైనా ఈ ఇసుక దోపిడీ అరికడతారా లేక ఇలాగే కొనసాగుతుందా ఉదయం సమయంలో మంచు విపరీతంగా కురవడంతో ఈ ట్రాక్టర్లు వెళ్లే వేగానికి ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్నామని ప్రజలు వాపోతున్నారు. తాహసిల్దారును జనసముద్రంన్యూస్ రిపోర్టర్ శారవాణి ద్వారా వివరణ అడగ్గా రెండు ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని. ఈరోజు టైం అయిపోయింది రేపు జరిమానా విధిస్తామని తెలియజేశారు,

# యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదు



హైదరాబాద్: యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ భానుప్రకాశ్ కథనం మేరకు.. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ముగింపు వేడుకలు...

మేడ్చల్ మల్కాజిగిరి,
31 డిసెంబర్ , జనసముద్రం న్యూస్..
ఎన్ పి ఆర్ డి ఇండియా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వారి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ పి ఆర్ డి జాతీయ అధ్యక్షుడు తుడుం. రాజేందర్ ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షుడు దైనాంపల్లి మల్లికార్జున నిర్వహించిన ఈ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అధితిగా మాజీ ఎం పి ఫైనాషియల్ ఛైర్మెన్ నంది ఎల్లయ్య , వికలాంగుల కార్పొరేషన్ సహకానా సంస్థ




ఛైర్మెన్ మూతినేని వీరయ్య వర్మ హాజరు అయ్యారు. వికలాంగుల సంక్షేమం కోసం వికలాంగుల హక్కుల కోసం వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న జిల్లాలోని సంఘాల నాయకులను గుర్తించి వారికి విశిష్ట సేవా రత్న అవార్డు అందజేశారు. అందులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుని ఎన్. వినయ్ గుర్తించి విశిష్ట సేవా రత్న అవార్డు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ సహకారా సంస్థ ఛైర్మెన్ మూతినేని వీరయ్య, ఎన్ పి ఆర్ డి జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్, ఎన్ పి డి ఓ జాతీయ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాస్ ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు డి. మల్లికార్జున, చేతుల మీదగా ఈ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇరికించాలని.. ఇరుక్కున్న ఐ బొమ్మ రవి!

హైదరాబాద్: ఏ ప్రశ్నకైనా తడుముకోకుండా సమాధానం చెబుతాడు.. అదే ప్రశ్న మరోసారి అడిగితే కళ్లు ఉరిమి చూస్తాడు.. పైరసీ సినిమా గుట్టు బయటపడ్డాక తప్పించుకునేందుకు ఎత్తులు వేశాడు.. తనపై ఫిర్యాదు చేసిన సినిమా పెద్దలను ఇరికించాలని చూసి తానే ఇరుక్కున్నాడు.. డబ్బు కోసం అడ్డదారులు తొక్కిన ఐ బొమ్మ రవిని 12 రోజులపాటు పోలీసులు విచారించారు. నగర సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్‌బాబు పర్యవేక్షణలో ఏసీపీ శివమారుతి, ఇన్‌స్పెక్టర్లు మధుసూదనరావు, నరేశ్ బృందం వివిధ కోణాల్లో సమాధానాలు రాబట్టారు. అతడు తన ఆనవాళ్లు బయటపడకుండా.. 2007లోనే క్రిమినల్ బుర్రకు పదునుపెట్టి తాను చేయబోయే పైరసీ నేరాలకు మిత్రులను పావులుగా వాడుకున్నాడు.



ఇమంది రవి

### సాక్ష్యాధారాలు పంపాలంటూ ఎదురుదాడి

ఇమంది రవి ఐ బొమ్మ తదితర సైట్లలో పైరసీ సినిమాలు పెట్టి.. 2019-23 మధ్య ప్రకటనల ద్వారా రూ.కోట్లు సంపాదించాడు. తరువాత పైరసీ వెబ్‌సైట్లు పెరగటంతో అతడి ఆదాయం తగ్గింది. అదే సమయంలో పైరసీపై తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు ఫిర్యాదు చేయడంతో రవి నయా మార్గం ఎంచుకున్నాడు. అప్పటికే కాలపరిమితి ముగిసిన ఐ బొమ్మ డూప్లికేట్ పోర్టల్ వేదికగా పోలీసులకు సవాల్ విసిరాడు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు, బయటి వ్యక్తులు ఇదంతా నడిపిస్తున్నారని సినీ పెద్దలనే ఇరికించే ప్రయత్నం చేశాడు. వీఆర్ ఇన్ఫోటెక్ పేరుతో ఐ బొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లను రిజిస్టర్ చేసినట్టు గుర్తించిన పోలీసులు ఆ కంపెనీకి మెయిల్ పంపారు. ఆ డొమైన్లకు తాను సర్వీసు ఇస్తున్నానని, పైరసీ సినిమాలు ఆ పోర్టల్‌లో లేవని బుకాయిస్తూ రవి సమాధానమిచ్చాడు. దీనికి సాక్ష్యాధారాలుంటే తనకు పంపాలంటూ ఎదురుదాడికి దిగడంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేశారు. వీఆర్ ఇన్ఫోటెక్ కంపెనీ ఫోన్ నంబరు ఆధారంతో నిందితుడు విదేశాల్లో ఉంటూ కథ నడిపిస్తున్నట్టు నిర్ధారణకు వచ్చారు. ఐబొమ్మ వెబ్‌సైట్‌కు పోస్టర్ డిజైన్ చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నపుడు అతడి ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. తాను ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చానంటూ రవి పంపిన మెసేజ్ అది. దాని ప్రకారం.. కూకట్‌పల్లిలోని తన ఇంటికి రవి చేరుకున్నాక అరెస్ట్ చేశారు.

### పాత మిత్రుడిని గుర్తు పట్టనట్లు నాటకం

రవి 2007లోనే మహారాష్ట్రలో ఫోర్జరీ సంతకాలు, నకిలీ పత్రాలతో డ్రైవింగ్ లైసెన్స్ సంపాదించాడు. వాటితోనే పాన్‌కార్డు పొందాడు. వాటి ఆధారంగా పోలీసులు రవికి పరిచయమున్న ప్రహ్లాద్, కాళీప్రసాద్, అంజయ్యలను గుర్తించారు. రవిని గుర్తించేందుకు ఇటీవల ప్రహ్లాద్‌ను రప్పించారు. అమీర్‌పేట్‌లో తాను రవితో కలిసి ఉన్నానని ప్రహ్లాద్ చెప్పగా.. రవి మాత్రం.. ప్రహ్లాద్‌ను ఇదే మొదటిసారి చూస్తున్నట్టు నాటకమాడాడు. తాను నడిపేది అసలు ఐ బొమ్మ అని రుజువుందా.. అంటూ రవి పోలీసులను ప్రశ్నించినట్టు సమాచారం. ఈ వ్యవహారంలో మరో ఇద్దరి ప్రమేయంపై పోలీసులు విచారిస్తున్నారు.

# 2025 సంవత్సరం వీడ్కోలు చెప్తూ

- శాంతియుత వాతావరణం లో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలి
- నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని...
- గ్రామ మండల జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు..
- తాజ్పూర్ సర్పంచ్ రాగల సంతోష్ శ్రీనివాస్

బిఆర్ఎస్ జిల్లా నాయకులు
జన సముద్రం ప్రతినిది :
2026 నూతన ఆంగ్ల సంవత్సరం మరో ఒక




రోజులో రానున్న నేపథ్యంలో భువనగిరి మండలంలో జిల్లా ప్రజలకు తాజ్పూర్ సర్పంచ్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్. ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు అదే సమయంలో డిసెంబర్ 31 రాత్రి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు మద్యం సేవించి వాహనాలు నడపడం రహదారులపై అల్లరి అనవసరమైన గొడవలు శబ్ద కాలుష్యం కలిగించే కార్యకలాపాలు నిర్వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యమని పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని కోరారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

"ప్రజలే దేవుళ్ళు"
"సమాజమే దేవాలయం"
"దేశమంటే మట్టికాదు"
"దేశమంటే మనుషులు"
కృషి ఉంటే మనుషులు
ఋషులవుతారు
పట్టుదల ఉంటే
మహాపురుషులవుతారు
కల్వకుర్తి నియోజకవర్గ కుటుంబ సభ్యులకు ఆత్మీయులకు, దేశ, విదేశాల పౌరులందరికీ 2026 సంవత్సర శుభాకాంక్షలు. అభినందనలు.
సంవత్సరం ప్రపంచ ప్రజలంతా శాంతి సామరస్య, సౌభాగ్యాలతో సంతోషంగా కలిసిమెలసి - జీవించాలని, గతంలో కొనసాగిన విభేదాలు, విద్వేషాలు, తీవ్రవాదం మరియు యుద్ధాలు, కులమత బేధాలు సమసిపోయి అందరు కలిసి మెలసి సౌభ్రాతృత్వం కల్పించటానికి, ప్రపంచ అదినేతలు కృషిచేయాలని, భిన్నత్వంలో



ఏకత్వాన్ని సాధించాలని, ఇందుకు భారతదేశం విశ్వగురువుగా ప్రముఖ పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ అందరకీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు అభినందనలు.
గడచిన 2025 సంవత్సరానికి వీడ్కోలు...
2026. సంవత్సరానికి స్వాగతం.

కృతజ్ఞతలతో........
ఇట్లు
మీ భవదీయ
గుర్క జయపాల్ యాదవ్

# సారంగాపూర్ మండల వార్డు మెంబర్ ఫోరం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులను అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు

జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (డిసెంబర్31)



సారంగాపూర్ మండల వార్డు మెంబర్ ఫోరం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.
ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఫోరం అధ్యక్షులు పల్లపు నాంపల్లి ఉపాధ్యక్షులు గంగన్న కార్యదర్శి గడ్డం మధు ఆర్గనైజేషన్ సెక్రెటరీ దూలూరు వంశీ నాయకులు రవీందర్ రెడ్డి సురేష్ వార్డ్ మెంబర్లు కళ్యాణ్ మల్లేష్ చిరంజీవి నవీన్ గడ్డం సతీష్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# మద్యం తాగి పట్టుబడితే భారీ జరిమానా..

## వాహనాల జప్తు: సీపీ సజ్జనార్ వార్నింగ్

హైదరాబాద్: న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో మందుబాబులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. నూతన సంవత్సరం బందోబస్తు ఏర్పాట్లపై సీపీ సజ్జనార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై కీలక ఆదేశాలను జారీ చేశారు. మద్యం తాగి వాహనాలతో రోడ్ల పైకి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. నగరంలోని 120 ప్రాంతాల్లో ఇవాళ రాత్రి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని చెప్పారు. మద్యం తాగి పట్టుబడితే భారీ జరిమానాతో పాటు వాహనాలను జప్తు చేస్తామన్నారు. జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు తదితర చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.
"రాత్రి 7 గంటల నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయి. అర్ధరాత్రి ఒంటిగంట వరకే ఈవెంట్లకు అనుమతి ఇస్తాం. సమయం దాటి వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా సౌండ్ సిస్టమ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు. బ్యాక్‌డోర్ ద్వారా మద్యం విక్రయించడం పూర్తిగా నిషేధం. క్యాబ్‌లు, ఆటో డ్రైవర్లు రైడ్ నిరాకరిస్తే ఉపేక్షించబోం. పోలీసులు అనాథాశ్రమాల్లో, వృద్ధాశ్రమాలు, ఆసుపత్రుల్లో నూతన సంవత్సర వేడుకలు చేసుకోవాలి" అని సజ్జనార్ వెల్లడించారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ



**జనసముద్రం ప్రతినిధి,జి కొండూర్ 31-12-25**

రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల ఒకరోజు ముందుగానే నేడే డిసెంబర్ 31 పంపిణీ చేస్తుంది, కొత్త ఏడాది సందర్భంగా మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు జి.కొండూరు మండల కేంద్రంలో నేడు ఉదయం నుంచి సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పింఛన్ల సొమ్మును పంపిణీ చేసారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ జి.కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ మైలవరం నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉయ్యూరు రమణ గ యూనిట్ ఇంచార్జ్ బెజవాడ గణపతి రావు, తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన అనురాధ



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 31**

ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చెప్పినట్టుగానే ఒక రోజు ముందుగా అనగా డిసెంబర్ 31వ తేదీనే ఇవ్వడం జరిగింది. పల్నాడు జిల్లా మాచర్ల లో ఉదయం 6గం.ల నుండే పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తో కలిసి టీడీపీ మహిళా నాయకురాలు పచ్చిపాల అనురాధ అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు.

## 8వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మద్దిగపు శ్రీనివాస రెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 31**

నూతన సంవత్సర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ఒకరోజు ముందే అనగా డిసెంబర్ 31వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణములోని 8వ వార్డ్ సచివాలయ సిబ్బందితో కలిసి 8వ వార్డు అధ్యక్షులు మద్దిగపు శ్రీనివాస రెడ్డి, 86వ బూత్ ఇంచార్జ్ భాగం హనుమంతరావు , కో ఇంచార్జ్ రెంటాల పుల్లారావు, జనసేన నాయకులు మారబోయిన శ్రీహరి, వంకాయలపాటి కోటి తదితరులు పాల్గొన్నారు.

## యర్రబాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసిన సచివాలయం ఉద్యోగి చెన్నకేశవులు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 31:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం బుధవారం నుండే ప్రారంభమైంది. జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కారణంగా ఒకరోజు ముందుగానే లబ్దిదారులకు పెన్షన్లు అందజేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఒక రోజు ముందుగానే అనగా డిసెంబర్ 31వ తేదీ బుధవారమే పట్లవీడు సచివాలయం ఉద్యోగి చెన్నకేశవులు ఇంటింటికీ తిరిగి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

## సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలి



**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31**
**రాజన్న సిరిసిల్ల రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య**

మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జాతర చైర్ పర్సన్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం

మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్ జాతర చైర్ పర్సన్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు

వచ్చే ఏడాది ఫిబ్రవరి 14 15 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర నిర్వహించనున్న నేపథ్యంలో వేములవాడ లోని భీమేశ్వర సదన్ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశాన్ని మంగళవారం జాతర ఛైర్మన్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన నిర్వహించగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్ ఎస్పీ మహేష్ బీ గితే అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.

## నూతనంగా ఎంపికైన వడపర్తి గ్రామ సర్పంచ్ మానస సురేష్ యాదవ్ ను సన్మానించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ, చామల కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి మండలంలోని నూతనంగా ఎన్నికైన వడపర్తి గ్రామసర్పంచ్ తోటకూర మానస సురేష్ యాదవ్ కు మెమొంటోఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించిన మంత్రి రోడ్లు భవనాల శాఖ సినిమాగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సన్మానం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి వార్డ్ మెంబర్ శేఖర్ ,జగత్ బాలస్వామి ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఏడాది వేళ ముందస్తుగా పింఛన్లు పంపిణీ.

**- అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు**
**- నియోజకవర్గంలో 42,107 మందికి రూ.18.16కోట్లు పంపిణీ.**



**జనసముద్రం. న్యూస్ ప్రతినిధి మైలవరం, 31.12.2025.**

కొత్త ఏడాది వేళ ముందస్తు పింఛన్లు పంపిణీ పేదల జీవితాల్లో ఆనందాన్ని నింపుతుందని, సంక్షేమ పాలనకు ఇది మరో నిదర్శనమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం మండలంలోని కీర్తిరాయునిగూడెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ బుధవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. పింఛన్ లబ్దిదారులతో స్వయంగా మాట్లాడారు. వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ముందస్తు పింఛన్ల పంపిణీతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తుల సమక్షంలో కేకును కట్ చేసి పంచుకున్నారు. పేదల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడి ఉందన్నారు. దేశంలోనే అత్యధిక పింఛన్ నగదు నెలకు వృద్ధులకు రూ.4వేలు పింఛన్ ఇస్తున్న రాష్ట్రమిది. ఒకటో తారీఖు నూతన ఆంగ్ల ఏడాది కారణంగా ఒక రోజు ముందుగానే అందిస్తున్నామన్నారు.

కూటమి సర్కారు హయంలో ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకుపైగా పింఛన్లపై ఖర్చు చేసినట్లు వెల్లడించారు. డిసెంబర్ నెలకు గాను రాష్ట్రంలో 63.12 లక్షల మందికి పింఛను ఇచ్చేందుకు రూ.2743 కోట్లు విడుదల చేశారన్నారు. మన ఎన్టీఆర్ జిల్లాలో 303 కొత్త పెన్షన్లను కలుపుకొని 2,28,592 పెన్షన్లకు దాదాపు రూ.98.95 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మైలవరం నియోజకవర్గంలో 42,107 మందికి రూ.18.16కోట్లు పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

ఎన్నికలప్రచారంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న నేత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. 'పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం' అన్న ఎన్టీఆర్ మాటలను సీఎం చంద్రబాబు ఆచరిస్తున్నారన్నారు. అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం కింద ఆర్థిక చేయూత, దీపం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయం, తదితర పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు.

నవంబర్ మాసంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన యువకుడు బట్టు గోపీ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 69వ జాతీయ పాఠశాల క్రీడల్లో కాంస పతకం సాధించిన చిన్నారి దసరాపు సుకృతకు ఎస్పీ అభినందనలు



**మహబూబాబాద్ జిల్లా.. ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31**

మహబూబాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్ర రాష్ట్రం, సాంభాజీనగర్‌లో తేదీ 22-12-2025 నుండి 25-12-2025 వరకు నిర్వహించిన 69వ జాతీయ పాఠశాల క్రీడలు – ఫెన్సింగ్ ( యు -14 బాలికలు – ఈ పి ఈ ఈ విభాగం) పోటీలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన దసరాపు సుకృత కంచు పతకం సాధించి రాష్ట్రానికి గౌరవాన్ని తీసుకువచ్చింది.

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సీసీ దసరాపు చంద్రకాంత్ కుమార్తె సుకృత, గీతాంజలి హై స్కూల్‌లో 6వ తరగతి చదువుతూ, జాతీయ స్థాయి పోటీల్లో తన ప్రతిభను చాటుతూ ఈ ఘనతను సాధించడం ఎంతో అభినందనీయం అని జిల్లా ఎస్పీ తెలిపారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,**

చిన్న వయస్సులోనే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని, క్రమశిక్షణతో సాధన చేస్తే గొప్ప విజయాలు సాధించవచ్చని సుకృత నిరూపించిందన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ, సమయపాలన, శ్రమ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే జాతీయ స్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటుకోవచ్చని పేర్కొన్నారు.

అదేవిధంగా కుమార్తె భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తిని ప్రోత్సహిస్తూ, శిక్షణ, సాధన, పోటీలకు సంపూర్ణ సహకారం అందించిన తండ్రి దసరాపు చంద్రకాంత్ అంకితభావం ప్రశంసనీయం అని ఎస్పీ తెలిపారు.

తల్లిదండ్రుల సహకారం, ప్రోత్సాహమే పిల్లల విజయానికి బలమైన పునాదిగా మారుతుందని పేర్కొన్నారు.

దసరాపు సుకృత సాధించిన ఈ విజయం జిల్లాలోని విద్యార్థులు, యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని, భవిష్యత్తులో ఆమె మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## శ్రీ చైతన్య పూర్వ విద్యార్థులకు సన్మానం

**- ఐఐటి, ఎంబీబీఎస్ గవర్నమెంట్ కాలేజీల్లో సీట్లు సాధించిన విద్యార్థులు**
**- విద్యార్థులను అభినందించిన తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్**





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ డిసెంబర్ 31**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య స్కూల్ పూర్వ విద్యార్థులు వశిష్ట్, సాయి కీర్తన, ప్రణీత లు ఐఐటి ,ఎంబీబీఎస్ లో సీట్లు సాధించిన సందర్భంగా పాఠశాలలో వారి తల్లిదండ్రులను విద్యార్థులను ఘనంగా సన్మానించామని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలియజేశారు.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారి యొక్క విజయాన్ని పాఠశాల విద్యార్థులతో పంచుకున్నారు. ప్రతి మనిషిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని నువ్వు ఏమి కావాలో నీకంటే బాగా నిర్ణయించే వ్యక్తి మరొకరు ఉండరని, ఖమ్మం శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని ఐఐటి ధన్బాద్ లో సీటు సాధించిన ఉమ్మగాని వశిష్ట్ అన్నారు. సాయి కీర్తన మాట్లాడుతూ తనకు పాఠశాలలో చదువుకున్న సిలబస్ గట్టి పునాది వేసిందని తద్వారా ఎంబిబిఎస్ సీటు విజయవాడ గవర్నమెంట్ కాలేజీలో సాధించాలని తెలిపారు.

ప్రణీత మాట్లాడుతూ ఇష్టపడి చదివితే ఎంతటి గమ్యాన్ని సులువుగా చేరుకోవచ్చని అలా చేయడం ద్వారా తను మహబూబాబాద్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించానని తెలిపారు.

ఈ సన్మాన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు ఉమ్మగాని మధు భోగి వేణు బిచ్చ లతో పాటు జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, ఏవో సుధాకర్, ఉపాధ్యాయులు మురళి, లక్ష్మీనారాయణ, పృధ్వి, షకీరా, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులను, తల్లిదండ్రులను, మరియు ఉపాధ్యాయ సిబ్బందిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ మరియు స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## పెంచికల్ పహాడ్ గ్రామ సర్పంచ్ పన్నాల మల్లికార్జున రెడ్డి కి ఘనంగా సన్మానించిన మంత్రి వెంకట్ రెడ్డి ఎంపీ చామల ఎమ్మెల్యే కుంభం



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వలిగొండ మండలంలోభువనగిరిమండలంలోనిపెంచికల్పహాడ్ గ్రామ సర్పంచిగా పన్నాల మల్లికార్జున రెడ్డి విజయనందు గెలుపొందిన సందర్భంగా రాష్ట్ర ఆర్ అండ్ బి సినిమాగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సర్పంచిగా పొన్నాల మల్లికార్జున రెడ్డికి మెమొంటో ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

సర్పంచ్ అంటే మొదటి ప్రధాన పౌరుడు అని గ్రామంలో పార్టీ బేధాల అభిప్రాయాలు లేకుండా గ్రామ సమస్యలపై గ్రామ అభివృద్ధి కొరకై సర్పంచిగా కర్తవ్యం నిర్వహించాలని తెలిపారు. నూతన సర్పంచులకు ఉప సర్పంచ్లకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిలివేరి నర్సింగరావు వార్డు మెంబర్లు భూములు అచ్చిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గోప మహేష్ గోపే నరసింహ సిద్ధారెడ్డికాంగ్రెస్నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసిన బోయిన చిన్న లింగయ్య



**జనసముద్రంన్యూస్, డిసెంబర్ 31**
**వెల్దుర్తి మండలం,**

ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సరం కారణంగా ఒకరోజు ముందుగానే లబ్దిదారులకు అందజేయాలని ఆదేశించిన నేపథ్యంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో డిసెంబర్ 31 అనగా బుధవారమే పట్లవీడు సీనియర్ టీడీపీ నాయకులు, కండ్లకుంట సొసైటీ ఛైర్మన్ బోయిన చిన్న లింగయ్య సచివాలయం సిబ్బంది తో కలిసి 4వేలు అందజేశారు.

# 25వ వార్డులో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

## పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 31**

అన్నమాట ప్రకారం డిసెంబర్ 31వ తేదీనే జనవరి నెల ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేస్తామని చెప్పిన ప్రభుత్వం బుధవారం ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 25వ వార్డు లో కూడా బుధవారం ఉదయం 6 గంటల నుండే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జ్ దొడ్డా.చందు, ఎస్కే బాషా, సిహెచ్.శేఖర్, లక్ష్మణ్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

ఈ సందర్భంగా అందరికీ నూతన సంవత్సర(2026) శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదో వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 31**

మాచర్ల పట్టణం లోని 10వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ లను బుధవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పంపిణీ చేసి వార్డులోని సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదర్ సాహెబ్, వైస్ ఛైర్మన్ ఎర్రాకుల సిద్దయ్య సిద్ధమ్మ,ఉప్పుతోళ్ళ చెన్నకేశవులు,షేక్ జాని బాషా,బత్తుల భవాని శంకర్, కోట నాయక్ పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సమస్యల పరిష్కారం.

- ప్రజాదర్బారులో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్
- ప్రజాసేవల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరి.

**జనసముద్రం ప్రతినిధి మైలవరం 31.12.2025.**

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం కృషి చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశించారు. ప్రజాసేవల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలన్నారు.

మైలవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ప్రజదర్బారు నిర్వహించారు.

ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న వినతులను ఎమ్మెల్యే వసంత వెంకట ప్రసాద్స్వయంగా స్వీకరిస్తూ, సమస్యల స్వభావాన్ని నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. అలాగే ఇచ్చిన ప్రతి వినతిపై ఏ శాఖకు సంబంధించిందో, ఆ శాఖ అధికారులు ఎంతవరకు స్పందించారో, సమస్య పరిష్కారంలో తీసుకున్న చర్యలు ఏమిటో, ఒకవేళ జాప్యం చోటు చేసుకుంటే దానికి గల కారణాలు వివరంగా సమీక్షించారు. వివిధ సమస్యలపై 65 మంది అర్జీలను సమర్పించారు. ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.



**ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్** మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ప్రజలు ఆశతో ఇచ్చే ప్రతి వినతిని తీసుకుని వేగవంతంగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని, ప్రతి వినతికి పరిష్కారం దొరికే వరకు పర్యవేక్షణ కొనసాగిస్తామని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తలారి వెంకటేశ్వర్లు ఆశయాలు కొనసాగిస్తాం

## 13 వ వర్ధంతి సభలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వి అజయ్ సారధి రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ డిసెంబర్ 31**

మహబూబాబాద్ జిల్లా లోభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ పట్టణ సహాయ కార్యదర్శి, ప్రజానేత అమరజీవి తలారి వెంకటేశ్వర్లు గారి 13 వ వర్ధంతి కార్యక్రమం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో నేడు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ రెడ్డి తలారి వెంకటేశ్వర్లు కి ఘన నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ తలారి వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి అన్నారు పట్టణ సహాయ కార్యదర్శిగా పాత బజార్ ప్రాంతంలో ఉద్యమాన్ని ముందుకు నడిపించిన గొప్ప వ్యక్తి తలారి వెంకటేశ్వర్లు అన్నారు తెలంగాణ ఉద్యమకారుడుగా మరియు భూపోరాటాలలో తన వంతు పాత్ర పోషించి అనేక ఉద్యమాలు ఈ ప్రాంతంలో నడిపించిన వ్యక్తి తలారి వెంకటేశ్వర్లు అన్నారు ఎవరికి బాధ ఆపదలో నేనున్నా అంటూ ధైర్యం చెప్పే తలారి వెంకటేశ్వర్లు గారు లేకపోవడం బాధాకరమని ఆయన స్ఫూర్తితో ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోతామని

ఈ సందర్భంగా తలారి వెంకటేశ్వర్లు స్ఫూర్తితో ఈ ప్రాంతంలో పార్టీని ముందుకు తీసుకుపోయి

ఈ ప్రాంతంలో వార్డు కౌన్సిలర్లు గెలిచే విధంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తలారి వెంకటేశ్వర్లు కుమార్తె తలారి కుమారి మరియు పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రవణ్ నర్రా శ్రావణ్ ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ వంకాయలపాటి చిరంజీవి మిర్యాల మల్లికార్జున్ రాగం మల్లయ్య పూల భద్రయ్య చిలువేరు వికాస్ మంద శంకర్ ఐలయ్య తండ్రి శ్రీనాద్ బాలాజీ వేణు కృష్ణ వెంకన్న నర్సమ్మ రాజు శ్రీనివాస్ రవి రాంప్రసాద్ లక్ష్మి రమ తదితరులు పాల్గొన్నారు

# ఒక్కరోజు ముందుగానే "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్ల పంపిణీ

**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి,డిసెంబర్:31**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో భాగంగా బిక్కవోలు మండలానికి సంబంధించి నూతనంగా మంజూరైన 12 వితంతు పెన్షన్లను ఎమ్మెల్య్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లబ్ధిదారులకు ప్రత్యక్షంగా అందజేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ**

గత ప్రభుత్వ హయాంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు తప్ప సమగ్ర అభివృద్ధి జరగలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని స్పష్టం చేశారు.



రేపు నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్లను ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

సాధారణంగా ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్లు అందజేస్తామని, ఆ రోజు సెలవు అయితే 30 లేదా 31 తేదీల్లో అందజేయడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు బిజీగా ఉండే పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈరోజే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు.

అదేవిధంగా, బిక్కవోలు మండలంలో నూతనంగా 12 వితంతు పెన్షన్లు మంజూరు కావడం ఆనందకరమని, వాటిని నేరుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండఎంపిడివో, ఎంపిపి తేతలిసుమ,గ్రామ పెసిడెంట్ రామారావు, సోసైటి అధ్యక్షులు నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి మరీయు కూటమి నాయకులు, బలభద్రపురం గ్రామ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# గుర్తుతెలియని అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 31**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 25వ వార్డు నూరు మసీదు దగ్గర అనగా జెండా చెట్టు ఉన్నటువంటి మసీద్ దగ్గర 10 సంవత్సరాలు నుండి ఒక అనాధ వృద్ధుడు బిక్షాటన చేస్తూ మసీదు దగ్గరే ఉండేవాడు .స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి , మరియు మసీదుకి వెళ్లే భక్తులు ఆ అనాధ వృద్ధునికి నిత్యము ఆహారం అందిస్తూ ఉండేవారూ ,

అయితే మంగళవారం రాత్రి ఆ అనాధ వృద్ధుడు అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని గుర్తించిన ఆ మసీదు లోని నమాజ్ కి వెళ్లేటువంటి భక్తులు ఆ విషయాన్ని మెట్టు గోవింద రెడ్డికి తెలియజేయగా మెట్టు గోవిందరెడ్డి వెంటనే వచ్చి ఆ అనాధ శవం విషయాన్ని పట్టణ సీఐ వెంకటరమణ కి తెలియజేశారు. అనంతరం పట్టణ సీఐ వెంకటరమణ అక్కడ అందరిని విచారించి అంత్యక్రియలు నిర్వహించవలసిందిగా మెట్టు గోవిందరెడ్డిని కోరగా ఆయన వెంటనే స్పందించి తమ సభ్యులతో బుధవారం ఉదయాన్నే 7 గంటలకు అంత్యక్రియలు నిర్వహించారు.



**ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ..**

మానవసేవయే ,మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో మాచర్ల పట్టణము మరియు తదితర గ్రామాలలోని అనాధ శవాలకు గత 5 సంవత్సరాల నుండి అనగా కరోనా సమయం నుండి అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .

ఈ అంత్యక్రియలు నిర్వహించిన విషయాన్ని తెలుసుకున్న పట్టణ ప్రజలు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందిస్తున్నారు.



ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ సభ్యులు వినయ్, అజయ్ కృష్ణ ,గురవయ్య , మరియు ఆర్థిక సహాయం చేసిన వారు పి. హరిబాబు, ఏ .చంద్రయ్య ఎం .పాపిరెడ్డి , జి. ప్రసాదు జి.ప్రభావతి ,మహిమ సిల్క్ షోరూమ్ వెంకటేశ్వర్లు , బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు, బాధ్యతలు సమాజానికి రెండు కళ్లు

## - టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా విద్యాశాఖాధికారి వి. రాజేశ్వర్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31**

మహబూబాబాద్ జిల్లా లో సమాజంలో బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించే వ్యక్తులు, సంస్థలకే హక్కుల గురించి మాట్లాడే నైతికత ఉంటుందని బాధ్యతలు హక్కులు సమాజానికి రెండు కళ్ళ వంటివని జిల్లా విద్యాశాఖాధికారి వి. రాజేశ్వర్ అన్నారు. టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కొత్త సంవత్సర క్యాలెండర్లను కలెక్టరేట్ సమావేశ హాలులో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఈఓ మాట్లాడుతూ విద్య నాణ్యతను పెంచడానికి నూతన ఆవిష్కరణలకు,వినూత్నకార్యక్రమాలకుఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘ ప్రధాన



కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ ఉద్యమాలు సామాజిక ఉద్యమాలకు దిక్సూచిలా పానిచేస్తాయని అన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కొత్త సంవత్సరంలో నూతన ఉత్సాహంతో ఉద్యమిస్తామని, ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు పోరాడతామని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధికారులు మందుల శ్రీరాములు, ఎంఈఓ లు వెంకటేశ్వరరావు, బుచ్చయ్య, శ్రీనివాస్, లచ్చిరాం, బాలాజీ, రవికుమార్, యాదగిరి, సంఘం రాష్ట్ర కౌన్సిలర్లు జిల్లా కమిటీ సభ్యులు వివిధ మండలాల బాధ్యులు క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు

# దివ్యాంగులకు కృత్రిమకాళ్ళ అమరిక

- మహబూబాబాద్ రోటరీక్లబ్ ఔదార్యం
- ముఖ్యఅతిథిగా డాక్టర్ లకావత్ వెంకట్
- ఆనందం వ్యక్తంచేసిన దివ్యాంగులు.

**మహబూబాబాద్. జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 31**

మహబూబాబాద్ వికాస్ కాలేజీ రోటరీక్లబ్ ఆధ్వర్యంలోదివ్యాంగులకు కృత్రిమకాళ్ళు అమర్చారు. స్థానిక వికాస్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, ఖమ్మం రోటరీక్లబ్ సెక్రటరీదొడ్డపనేని సాంబశివరావు, మహబూబాబాద్ రోటరీక్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు మాలె నాగేశ్వరరావు, వద్దుల సురేందర్ రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లు, తోర్నాల నగేష్ కుమార్, సెక్రెటరీ జంగాల విజయ్, ట్రెజరర్ శంతన్ రామరాజు పాల్గొన్నారు.

ఈసందర్భంగా ముఖ్య అతిధిలు మాట్లాడుతూ మహబూబాబాద్రోటరీక్లబ్చేస్తున్న సేవాకార్యక్రమాలు అభినందనీయమన్నారు.

అమెరికాలోని ఏకం స్వచ్ఛంద సేవా సంస్థ సౌజన్యంతో ఖమ్మం రోటరీక్లబ్ సహకారంతో ఈకృత్రిమ కాళ్ళు అమర్చడం గొప్ప విషయమన్నారు. తద్వారా దివ్యాంగులు సమాజంలో గుర్తింపు, గౌరవాన్ని పొందుతారని అన్నారు. అలాగే ఒకరి సహాయం లేకుండా ఆత్మగౌరవంతో జీవిస్తారని అన్నారు. 41మంది నిరుపేద దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత రోటరీక్లబ్ దే అన్నారు. గత పదిహేడేళ్ళుగా మహబూబాబాద్ రోటరీక్లబ్ అనితరసాధ్యమైన సేవలందించిందని అన్నారు. విద్య, వైద్య, విద్యార్థి, రైతులు, వికలాంగులు లాంటి అన్ని వర్గాలకు మహబూబాబాద్ రోటరీక్లబ్



సేవలందించిస్తోందని ప్రశంసించారు.

ఇంకా ఈకార్యక్రమంలో సీనియర్ రొటేరియన్లు బోనగిరి గిరిధర్ గుప్తా, కొడారి నాగేందర్, సాధు మహిపాల్ రెడ్డి, వల్లాల రమేష్, ముల్లంగి మోహన్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్ వనమాల సురేష్, అచ్చ శ్రీనివాస్, ఖమ్మం రోటరీక్లబ్ ట్రెజరర్ నాగేశ్వరరావు, కృత్రిమకాళ్ళ సాంకేతిక నిపుణులు గణపతి రావు, పవన్ కుమార్, లింగరాజు, నగేష్ తో పాటు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర కోర్టులో 2026 న్యాయవాదుల డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ



**జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

మధిర కోర్టులో ఈరోజు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు పి.విష్ణు వర్ధన్ రెడ్డి రూపొందించిన 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీని మధిర కోర్టు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి దీప్తి వేముల ఘనంగా ఆవిష్కరించారు.అదేవిధంగా ఐలు రూపొందించిన పాకెట్ క్యాలెండర్ ను కూడా ఆవిష్కరించారు..

ఈ సందర్భంగా జడ్జి దీప్తి వేముల మాట్లాడుతూ, న్యాయవాదుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ డైరీ న్యాయవృత్తిలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

న్యాయవాదులకు అవసరమైన చట్టపరమైన సమాచారం,ముఖ్యమైన నోట్స్‌కు అనుకూలంగా ఈ డైరీ ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మధిర కోర్టుకు చెందిన పలువురు స్థానిక న్యాయవాదులు,బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...